# ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తేది.10 .12 .2019 న ఉల్లి పాయల పై స్వల్పకాలిక చర్చ

1) దేశములో సెప్టెంబర్ నెల మధ్య నుండి ఉల్లిపాయల ధరలు పెరిగినాయి. డిసెంబర్ మొదటి వారములో హోల్ సేల్ మార్కెట్ లో రూ .100 -130 ఉండేది. ప్రస్తుము ధర కొద్దిగా రూ. 80 -100 లకు తగ్గినది .
2) ధరలు పెరుగుటకు కారణము ఎక్కువ పండించు రాష్ట్రములు అయిన మహారాష్ట్ర మరియు కర్ణాటక రాష్ట్రములలో తక్కువ పంట వేయుట వలన, రాబడులు తగ్గినందున మరియు పంట దెబ్బ తినడమువలన.
3) ఆంధ్రప్రదేశ్ కిలో రూ 25 /- లకు ఉల్లిపాయలు సరఫరా చేస్తున్న మొదటి రాష్ట్రము. మొదటి విడతగా 27 .09 .2019 నుండి 02 .10 .2019 వరకు కిలో రూ 25 /- లకు పంపిణి చేయటం జరిగినది . ధరలు తగ్గినందున మార్కెట్ సహాయక చర్యలు నిలుపదల చేయడము జరిగినది.
4) మరల నవంబర్ 14,2019 నుండి రాష్ట్రము లోని 101 రైతు బజార్ల ద్వార కిలో రూ.25/- లకు సరఫరా చేయడం జరుగుచున్నది మరియు ధరలు తగ్గువరకు కొనసాగింపబడును.
5) ఇంతవరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ 38,496 క్వింటాళ్ళ ఉల్లిపాయలను కర్నూల్, తాడేపల్లిగూడెం, హైదరబాద్, షోలాపూర్ మరియు ఆల్వార్ మార్కెట్ల నుండి కొనుగోలు చేయడ మైనది . మరియు ప్రభుత్వము **2100** మెట్రిక్ టన్నుల దిగుమతి చేయు ఉల్లిపాయలకు ఇండెంట్ పెట్టడం జరిగినది .

**ఆంధ్ర ప్రదేశ్ ఇతర రాష్ట్రములతో పోల్చితే**

1) ఆంధ్ర ప్రదేశ్ తేది. 27 .09 .2019న మార్కెట్ సహాయక చర్యలు మొదలు పెట్టి, ముందుగా మొదలు పెట్టిన రాష్ట్రములలో ఒకటి.
2) రెండో విడతగా తేది .14.11 .20.19 న మరల మార్కెట్ సహాయక చర్యలు మొదలు పెట్టినది అయితే ఇతర అనేక రాష్ట్రములు అలా చేయలేదు .

3) ఉల్లిపాయలు అత్యంత తక్కువ  ధర కిలో  రూ 25 /- లకు సరఫరా చేయడం జరిగినది. ధర రూ. 130/- లకు  చేరినప్పటికి  ప్రభుత్వము  కిలో రూ 25 /- లకు సరఫరా కొనసాగించినది. అందువలన  పెద్ద క్యూ లైన్లు ఉన్నవి .

4) ఆంధ్రప్రదేశ్ అత్యధిక పరిమాణము అనగా 38,496  క్వింటాళ్ళ ఉల్లిపాయలను కొనుగోలు చేసినది. సరఫరా పరిమాణములో  మరియు  సబ్సిడీ  అందించుటలో ఆంధ్రప్రదేశ్ మొదటి రాష్ట్రముగా నిలిచినది.

| రాష్ట్రము | కిలో ధర | రాష్ట్రము | కిలో ధర |
|---|---|---|---|
| బీహార్ | 35 | మధ్యప్రదేశ్ | 50 |
| ఢిల్లీ | 22 ( నిలుపుదల చేయడ మైనది ) | తమిళనాడు | 30 మరియు 40 |
| వెస్ట్ బెంగాల్ | 59 | తెలంగాణ | 40 |

5) కొన్ని రాష్టములు ఎటువంటి మార్కెట్ సహాయక చర్యలు  చేపట్టలేదు.

6) బయట నుంచి దిగుమతి అగు ఉల్లిపాయల కొరకు ఆంధ్రప్రదేశ్  భారత ప్రభుత్వమునకు అన్ని రాష్ట్రముల కంటే అధికముగా 2100 మెట్రిక్ టన్నులు  ఆర్డర్ పెట్టినది .దిగుమతి ఉల్లిపాయలు ముంబై పోర్ట్ నకు డిసెంబర్ 12 లేదా 13 న వచ్చునని  భావిస్తున్నాము.

**శ్రీ మోపిదేవి వెంకట రమణరావు**

**పశుసంవర్ధక, మత్స్య మరియు మార్కెటింగ్ శాఖా మాత్యులు**